క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

పాణ్యం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మంగళవారం పాణ్యంలో పర్యటించనున్నట్లు ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభం కానున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటరీలు హాజరు కావాలన్నారు. అలాగే ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలుపై చర్చ ఉంటుందని తెలిపారు.

రైతులకు సేవలు అందించండి



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: రైతులకు అందుబాటులో ఉండి, వారికి కావాల్సిన సేవలను ఎప్పటికప్పుడు అందించాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ సూచించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సంక్షేమ పథకాలకు అర్హులైన రైతుల జాబితాల తయారీలో అలసత్వం వద్దని హెచ్చరించారు. రబీ పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం రైతుభరోసా మాసపత్రికను ఆవిష్కరించారు.

పొన్నకల్‌లో నేడు జియారత్



పూజలందుకున్న మిన్నెల్లస్వామి

గూడూరు రూరల్: మండల పరిధిలోని పొన్నకల్‌లో శ్రీ అయ్యకొండ మిన్నెల్లస్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జియారత్(కిస్తీలు) నిర్వహించనున్నట్లు సోమవారం దర్గా పీఠాధిపతి అక్బర్‌బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానున్నారని, భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించామని ఆయన తెలిపారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ అనంతయ్య

కోడుమూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంఈఓ అనంతయ్య వంట ఏజెన్సీ సభ్యులకు సూచించారు. స్థానిక బాలికల హైస్కూల్‌ను సోమవారం తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం ఎంఈఓ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

గూడూరు రూరల్: మండల పరిధిలోని పొన్నకల్‌లో కబడ్డీ పోటీలు కొనసాగాయి. సోమవారం రెండో రోజు సీనియర్ విభాగంలో పోటీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు దాతల సహకారంతో నగదు బహుమతులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

కర్నూలు (న్యూటౌన్): ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందని కర్నూలు మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ భాస్కర్ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలానికి రూ.34.50 లక్షల నిధులు మంజూరు కాగా బి.తాండ్రపాడు గ్రామానికి రూ.3 లక్షలు, గార్గేయపురానికి రూ.6 లక్షలు, నందనపల్లెకు రూ.3 లక్షలు, పంచలింగాలకు రూ.3 లక్షలు, జి శింగవరానికి రూ.3 లక్షలు, దిన్నెదేవరపాడుకు రూ.6 లక్షలు, పసుపులకు రూ.3 లక్షలు, రుద్రవరానికి రూ.3లక్షలు కేటాయించామన్నారు. త్వరలోనే ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నామన్నారు.

ట్రాఫిక్ ఉల్లంఘనులకు జరిమానా

కర్నూలు: నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 30 మంది మైనర్లపై ఉల్లంఘన కేసులు నమోదు చేసి రూ.16,050 జరిమానా విధించారు. ట్రాఫిక్ డీఎస్పీ నాగ భూషణం ఆధ్వర్యంలో నగరంలోని ముఖ్య కూడళ్లలో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్‌విహార్ సెంటర్‌లో ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 30 మంది మైనర్లను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

సంక్షేమ సారథికి అండగా ఉందాం

● కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు(న్యూటౌన్): నవరత్న పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని 40వ వార్డు సంతోష్ నగర్‌లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. మూడేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఏ కారణం చేతనైనా రాకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హత ఉంటే ఎవరి సిఫార్సు అక్కరలేదని, దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాలో చేరుస్తామన్నారు. మత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్లు శేషన్న, ఖాజాబీ పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యానికీ ప్రాధాన్యం

గూడూరు: పశువుల ఆరోగ్యంపై కూడా తమ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని సోమవారం స్థానిక పశు వైద్యశాల కేంద్రం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉంటే పల్లెసీమలు పచ్చగా ఉంటాయన్నారు. పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు టోల్ ఫ్రీ 1962కు ఫోన్ చేయాలని, వాహనంతో వచ్చి తమ సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి, అవసరమైతే వాటిని పశువుల ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు సీఎస్ అస్లామ్, లక్ష్మన్న, సచివాలయ కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం



గడివేముల పీహెచ్‌సీ ఆవరణంలో ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ జబీన్

గడివేముల: కుష్టు రహిత సమాజానికి కృషి చేద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మొల్లా జబీన్ తెలిపారు. సోమవారం గ్రామ సచివాలయ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిగ్రస్తులపై ప్రతి ఒక్కరూ ప్రేమాఅభిమానాలు చూపించి, చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు.

పాణ్యం: కుష్టువ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని భూపనపాడు పీహెచ్‌సీ డాక్టర్ గురుకుమార్ సూచించారు. సోమవారం సచివాలయంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారుతున్న ముక్కు, పొడి నెత్తి, కంటి సమస్యలు, కండరాల బలహీన, ప్రసంగ సమస్యలు, చర్మంపై నోడ్యూల్స్, పాదాలపై నొప్పిలేని పూతలు, కనుబొమ్మలు, లేదా వెంట్రుకలేనితనం, చర్మంపై లేత రంగు మచ్చలు, తదితర లక్షణాలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. కుష్టువ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. అనంతరం కుష్టువ్యాధి నిర్మూలకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణమోహన్, పంచాయతీ సెక్రటరీ సుబ్బరావు పాల్గొన్నారు.

సర్వేను త్వరగా పూర్తి చేయండి



బిలకల గూడూరులో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

గడివేముల: మండల పరిధిలోని ఆయా సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న ఔట్ రీచ్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ విజయసింహారెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని బూజునూరు, బిలకలగూడూరు గ్రామాల్లో జరుగుతున్న ఔట్‌రీచ్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ, చేయూత, చేదోడు, ఆసరా, అమ్మ ఒడి పథకాల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ వెంట ఈఓపీఆర్‌డీ అబ్దుల్ కాలిక్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ సత్యబాబు

ఓర్వకల్లు: క్రీడలతో మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వం అలవడుతుందని బాలభారతి పాఠశాల ప్రిన్సిపాల్ క్లమేట్ సత్యబాబు అన్నారు. సోమవారం స్థానిక బాలభారతి పాఠశాలలో రాష్ట్ర స్థాయి జూనియర్ జంప్ రోప్(తాడాట) పోటీలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు జంప్ రోప్ క్రీడను సాధారణ క్రీడగా భావించేవారన్నారు. 2016లో నిర్వహించిన ఒలింపిక్ క్రీడలలో జంప్ రోప్ క్రీడకు ప్రాధాన్యత కల్పించారన్నారు. క్రీడలకు విద్యార్థులు సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జంప్ రోప్ క్రీడా విభాగం జిల్లా అధ్యక్షుడు రమణయ్య, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సవ్య, జెడ్పీ హై స్కూల్ పీడీ శేషిరెడ్డి, యోగా కార్యదర్శి అవినాష్, పీఈటీ జోసఫ్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి



కోడుమూరులో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



సి.బెళగల్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు



వినతులను స్వీకరిస్తున్న తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి

కోడుమూరు రూరల్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందజే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తహసీల్దార్ శేషఫణి అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ తన కార్యాలయంలో అధికారులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూ భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఓ రవిప్రకాష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, ఎంఈఓ అనంతయ్య, ఏపీఎం పుష్పావతి, ఈఓఆర్డీ మంజుల పాల్గొన్నారు.

పదే పదే తిప్పుకోవద్దు

సి.బెళగల్: ప్రజలను కార్యాలయానికి పదేపదే తిప్పుకోకుండా అర్జీలను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మండల అధికారులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పొలాల గట్ల వివాదాలు, భూ సమస్యలు, ఇళ్ల పట్టాలు, ఆధార్ తదితర సమస్యపై ప్రజలు అర్జీలు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ రాముడితో కలిసి తహసీల్దార్ అధికారులతో పెండింగ్ సమస్యలు, స్పందన అర్జీలపై సమీక్ష నిర్వహించారు. స్పందనలో ఏఓ మల్లేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, ఎంఈఓ జ్యోతి, ఈఓఆర్డీ సందీప్, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, ఉపాధిహామీ ఏపీఓ లక్ష్మన్న, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్యుత్, హౌసింగ్ ఏఈలు గోనేనాయక్, సూర్యప్రకాష్, సుకుమార్, సుమంత్ ఉన్నారు.

నిర్లక్ష్య చేయొద్దు

ఓర్వకల్లు: ప్రజల నుంచి స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహసీల్దారు శివప్రసాద్ రెడ్డి సిబ్బందికి సూచించారు. సోమవారం తహసీల్దార్ తన కార్యాలయంలో స్పందన నిర్వహించారు. పూడిచెర్ల, శకునాల, ఓర్వకల్లు తదితర గ్రామాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. విచారించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని బాధితులకు తహసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఎంఈఓ సునంద, ఆర్ఐ రంగస్వామి, వివిధ శాఖల ఇంజజినీరింగ్ అధికారులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డీవీఎంసీ సభ్యుడు రవిశాస్త్రి

కర్నూలు(న్యూటౌన్): చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ల్లా విజిలెన్స్‌అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిశాస్త్రి సూచించారు. సోమవారం బి.తాండ్రపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సివిల్ రైట్స్‌డే కార్యక్రమంలో రవిశాస్త్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వివాదాలకు వెళ్లకుండా శాంతియుతంగా జీవించాలన్నారు. ఏవైనా సమస్యలుంటూ పోలీసులను ఆశ్రయించి సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు సాయి ప్రదీప్, రాజు, శాంత కుమార్, ప్రభుదాస్, సోషల్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాసులు, దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము పాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

● ఫైనల్స్ చేరిన కర్నూలు, నెల్లూరు జట్లు



తలపడుతున్న ప్రకాశం, కర్నూలు జట్లు

కర్నూలు (టౌన్): నగర శివారులోని ఆదర్శ విద్యా మందిర్ క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. బాలుర విభాగం సెమీఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టుపై 20–15 స్కోర్‌తో నెల్లూరు జట్టు విజయం సాధించింది. ప్రకాశం జిల్లా జట్టుపై 15–10 స్కోర్‌తో కర్నూలు జట్టు గెలిచింది. బాలికల విభాగంలో కృష్ణా జిల్లా జట్టుపై 15–12 స్కోర్ చేసి కర్నూలు జట్టు విజయం సాధించింది. తూర్పుగోదావరి జిల్లా జట్టుపై 5–0 స్కోర్‌తో నెల్లూరు జట్టు సునాయసంగా గెలుపొందింది. మంగళవారం ఫైనల్ పోరు ఉంటుందని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య వెల్లడించారు. బాలుర విభాగంలో నెల్లూరు, కర్నూలు జట్లు, బాలికల విభాగంలో ప్రకాశం, విశాఖపట్నం జట్లు, మూడు, నాలుగో స్థానాలకు తూర్పుగోదావరి, కృష్ణా జిల్లా జట్లు పోటీ పడతాయని తెలిపారు.

‘ఎవరి సంతకాలూ ఫోర్జరీ చేయలేదు’



మాట్లాడుతున్న రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బజారి

కర్నూలు (న్యూటౌన్): ఎవరి సంతకాలూ ఫోర్జరీ చేయలేదని, తన భూమిని తానే స్వయంగా విక్రయించానని రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ జి.బజారి తెలిపారు. సోమవారం సాయంత్రం స్టాంటన్‌పురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉల్చాల సర్పంచ్ యు.విద్యాసాగర్, గ్రామ పెద్దలతో కలిసి బజారి విలేకరులతో మాట్లాడారు. ఉల్చాల గ్రామ పరిధిలో ఉన్న 93 సెంట్ల పొలాన్ని కుటుంబ సభ్యుల పోషణకు, వారి జీవనానికి గత ఏడాది డిసెంబర్‌లో రూ.67.50 లక్షలకు గొల్ల గోకారికి విక్రయించానన్నారు. పెళ్లయిన ఆరు నెలలకే తన మొదటి భార్య తనతో జీవించకుండా కనిపించకుండా వెళ్లిపోయిందని ఆమె కుమారుడు ఐటీడీపీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ గట్టు తిలక్ తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడన్నారు. గతంలోనూ తిలక్‌పై తను చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో కర్నూలు, నంద్యాల పోలీస్ స్టేషన్‌లలో కేసులున్నాయన్నారు. అతని వెనుక టీడీపీ నేతలు ఉన్నారని, అనవసరంగా ఉల్చాల గ్రామానికి చెందిన ధర్మవరం వాసుపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న నీటి ట్యాంక్‌ను ప్రజలు ఫిర్యాదు మేరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి కూల్చేశామని, దీన్ని కూడా టీడీపీ నాయకులు రాజకీయం చేయడం తగదన్నారు.

అవార్డు వచ్చినందుకు అభినందన సభ



బెస్ట్ కంటింజెంట్ అవార్డు అందుకున్న సిబ్బందితో కమాండెంట్ రవిశంకర్

కర్నూలు: వరుసగా మూడేళ్లుగా బెస్ట్ కంటింజెంట్‌గా నిలిచి జ్ఞాపికలు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కమాండెంట్ రవిశంకర్ ఆధ్వర్యంలో ఏపీఎస్పీ కర్నూలు రెండో పటాలంలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. విజయవాడ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గణతంత్ర వేడుకల్లో ఏపీఎస్పీ కర్నూలు రెండో పటాలంకు బెస్ట్ కంటింజెంట్ అవార్డు దక్కింది. కవాతులో ప్రతిభను చూపి ద్వితీయ స్థానంలో నిలిచినందుకు గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ చేతుల మీదుగా జ్ఞాపికను డీజీపీ చేతుల మీదుగా నగదు రివార్డును పరేడ్ కమాండర్ ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి బెస్ట్ కంటింజెంట్ అవార్డును అందుకున్న సిబ్బందిని సత్కరించి అభినందించారు. కార్యక్రమానికి 11వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండో పటాలం సిబ్బందికి సంకల్పం ఉండటంతో వరుసగా మూడుసార్లు అవార్డును అందుకున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందికి విందు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, రవికిరణ్‌తో పాటు రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, పటాలం సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు కల్లూరులో ‘గడప గడపకు మన ప్రభుత్వం’

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధిలోని 35వ వార్డులో(మాదిరాజు నగర్) మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే కార్యాలయ అధికారులు తెలిపారు. కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతరన్నారు. కల్లూరు అర్బన్ పరిధిలోని కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

సి.బెళగల్: శ్రీ వసంతప్ప పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని చింతమానుపల్లె గ్రామంలో మంగళవారం నుంచి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.8,016, రూ.5,016, రూ.2,510 నగదు బహుమతి అందజేయనున్నారు. ఆసక్తి ఉన్న వారు 7989642367, 9666013213 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీ ఫీజు రూ.350 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు ప్రసాద్, మల్లేష్, కిష్టన్న, రవి, దస్తగిరి, చంద్ర, విష్ణు తెలిపారు.

గాంధీజీకి ఘన నివాళి

కల్లూరు: జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం కల్లూరు అర్బన్ చెన్నమ్మ సర్కిల్ ఉన్న టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.మధు, మహేష్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి

కర్నూలు(హాస్పిటల్): గ్రామాల్లో ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్య చెప్పారు. సోమవారం ప్రాంతీయ శిక్షణ కేంద్రం(ఫిమేల్)లో ఎంఎల్‌హెచ్‌పీల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాజిక ఆరోగ్య అధికారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామస్థాయిలో మెరుగైన సేవలందించాలన్నారు. గ్రామస్థాయిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో పాల్గొని సమగ్ర సేవలందించాలని ఆదేశించారు. వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ పరిధిలో ప్రజలతో మమేకమై వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలతో కలిసి సామాజిక ఆరోగ్య అధికారులు రోజుకు 20 హెల్త్ ఐడీలు జనరేట్ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఆశ, ఆరోగ్య కార్యకర్త, సీహెచ్‌ఓలు గర్భిణులను త్వరగా గుర్తించి నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీపీఎంయూ డాక్టర్ ఉమా, డాక్టర్ చంద్రకాంత్ యాదవ్, డాక్టర్ మారుతీప్రసాద్, డాక్టర్ రజని, డాక్టర్ సుష్మిత, డీపీఓ విజయరాజు పాల్గొన్నారు.

ఆపద మిత్రల సేవలు అమోఘం



కిట్‌ను అందజేస్తున్న కలెక్టర్, జెడ్పీ చైర్మన్

కర్నూలు(అర్బన్): కరోనా సమయంలో ఆపద మిత్రల (ఆశావర్కర్లు, వలంటీర్లు) సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ పీ కోటేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డీపీఆర్‌సీ భవనంలో ఆశావర్కర్లు, వలంటీర్లకు (ఆపద మిత్రలు) జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను ఆయన జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఊహించని ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ఆపద మిత్రలు సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. సీపీఆర్ గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, 12 రోజుల పాటు వివిధ అంశాలపై తీసుకున్న శిక్షణను పది మందికి వివరిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సచివాలయ, వలంటీరు వ్యవస్థ దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలోనే శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రలకు విపత్కర సమయాల్లో వినియోగించేందుకు ఒక్కొక్కరికి రూ.6,888ల విలువ చేసే కిట్లను అందించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జీ నాసరరెడ్డి, డీఎల్‌పీఓ తిమ్మక్క, ట్రైనింగ్ మేనేజర్ గిద్దేష్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఆశావర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలి

కర్నూలు(సెంట్రల్) : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలని కలెక్టర్ పి.కోటేశ్వరారావు మండలాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వివిధ సంక్షేమ పథకాల అమలుపై అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జేసీ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలసి సమీక్షించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, పీఆర్ ఎస్‌ఈ సుబ్రమణ్యం, సీపీఓ అప్పలకొండ, డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

కుష్టుపై మరింత అవగాహన



ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ

కర్నూలు(హాస్పిటల్): స్పర్శ కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జేసీ ఎస్. రామసుందర్‌రెడ్డి చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమ పక్షోత్సవాలు ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా అన్ని గ్రామపంచాయతీల్లో, గ్రామ, వార్డు సచివాలయాల్లో కుష్టువ్యాధిపై గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్నా, చెవులు, ముఖంపై కణితులు ఉన్నా, కాళ్లు, చేతులపై స్పర్శ తగ్గినా, కనురెప్పలు, వెంట్రుకలు రాలినా కుష్టువ్యాధి లక్షణాలుగా గుర్తించి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ నాగేశ్వరరావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, రమ, అనురాధ, సీపీఓ అప్పలకొండ, హెచ్‌ఈఓ శివశంకర్, డిప్యూటీ హెచ్ఈఓ దేవప్రసాద్ పాల్గొన్నారు.

కుష్టురోగులపై ఆదరణ చూపాలి

కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ఆదరణ చూపాలని డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రరెడ్డి చెప్పారు. సోమవారం నగరంలోని శ్రీరామనగర్‌లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో కర్నూలు మెడికల్ కాలేజీ సామాజిక వైద్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్. సింధియా శుభప్రద ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీరామనగర్‌లో ఆశా కార్యకర్తలు, ఆరోగ్యకార్యకర్తలు, మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు దివ్య, శ్రీదేవి, బాలకోటయ్య, రాధ, విజయలక్ష్మి, రవినాయక్, రేణుక, పుష్పలత, వెంకటేశ్వర్లు, నాగరాజు, విష్ణుప్రియ, మెర్సి, ఐశ్వర్య పాల్గొన్నారు.

పకడ్బందీగా పశు విజ్ఞాన బడులు



విశాఖపట్టణం స్పైల్ జేడీ డాక్టర్ రమణయ్యకు బొకే అందజేస్తున్న అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): పశువిజ్ఞాన బడులను పకడ్బందీగా నిర్వహించాలని వెటర్నరీ అసిసెంట్లను విశాఖపట్టణం స్పైల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రయ్య ఆదేశించారు. రాష్ట్రంలోని మూడు, నాలుగు జోన్‌లకు పశువిజ్ఞాన బడి నోడల్ అధికారిగా ఈయన నియమితులయ్యారు. ఆయన కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పశువిజ్ఞానబడుల నిర్వహణను పరిశీలించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పశు సంవర్ధకశాఖ గోకులం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఇంట పాడిని అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. జిల్లా జేడీ రామచంద్రయ్య, కర్నూలు డివిజన్ డీడీ డాక్టర్ దుర్గా ప్రసన్నబాబు, ఏడీలు భవాని శంకర్‌రెడ్డి, మాధవి, ప్రమీల, పార్థసారధి, నాగరాజు పాల్గొన్నారు.